REGD No. H 18 విడిప్రతి 0–25 పై. 16-9-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 37

## పి. వి. జి. రాజుకు దినేష్‌సింగ్ లేఖ



ముఖ్యమంత్రికి సన్నిహితంగా వుండ వలసిందని సలహాయిస్తూ, కేంద్ర విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఇటీవల శ్రీ పి. వి. జి. రాజుకు ఒక లేఖ వ్రాశారనీ; దానిమీదనే శ్రీ రాజా ముఖ్యమంత్రిని కలుసుకొని మాట్లాడడం జరిగిందని తెలుస్తున్నది. అయితే ఈ సంభాషణలు ఫలప్రదంకాలేదనీ; పైగా ఈ సంప్రతింపులవల్ల వీరిరువురు సన్నిహితం కాకపోగా, మరింత దూరమైనారని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

దినేష్‌సింగు రాజుకు స్నేహితుడు, బంధువుకూడా. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహితుడు. దినేష్‌సింగు, బ్రహ్మానందరెడ్డికి సన్నిహితంగా

—కొరవ 7వ పేజీలో

# పోటీఅయినా రాజీఅయినా ★ ముఖ్యమంత్రి అభ్యర్థే!

రాజీలేదు, గీజీలేదుఅనేది తేలిపోయినట్లే ఇరువర్గాలు పోటీసన్నాహంలో పడిపోయాయి. రాజీఅనేదానిమీద ముఖ్యమంత్రివర్గీయులు ఏనాడూ ఆశతోలేరు; ఏనాడూ దానిమీద ఆధారపడలేదు; ఆఅవసరం తమకులేదన్నట్లే వారు వ్యవహరిస్తున్నారు. ఆగస్టు 18 తేది ఎన్నిక నిల్చిపోయినా, తీర్మానంద్వారా తమబలాన్ని, వైఖరిని సుస్పష్టం చేయడంలో వారివుద్దేశ్యం అదే. ఎన్నికకు తేదీ నిర్ణయింపజేసుకోవడంలో వారి పట్టుదలకుకూడా కారణం అదే.

కాని రాజీఅనే ప్రతిపాదన వచ్చింది శ్రీ నీలం సంజీవరెడ్డిగారినుండి; ఈనాటికీ రాజీమాటలు వినిపిస్తున్నది సంజీవరెడ్డిగారినుండే; రాజీజరగాలనే పట్టుదల చూపుతున్నదీ సంజీవరెడ్డిగారే; ఆ అవసరమూ వారికేననేది కూడా రహస్యంకాదు. పోటీ జరిగితీరాలని ముఖ్యమంత్రి వర్గీయులలో ఏకాభిప్రాయముంటే; రాజీవిషయంలో సయోధ్యయులు రెండుగా చీలిపోయినట్లు కనపడతారు. సంజీవరెడ్డిగారు రాజీకి సుముఖులు; రఘురామయ్య—ఏ.సి. సుబ్బారెడ్డిగారలు విముఖులు.

ఇక పోటీయో, రాజీయో కేవలం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌చేతిలో వుంది. వారుమాత్రం ఆశాభావాన్ని వీడలేదు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికికూడా రాజీపట్ల ఆశాభావం పూర్తిగావుంది. ఒక్కవిషయం మాత్రం నిర్వివాదమని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు: రాజీ జరిగినా, పోటీ జరిగినా పదకొండవస్థానంలో రాబోయేది ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి అభ్యర్థేకాని, ఇంకొకరుకాదు!

ముఖ్యమంత్రి హుటాహుటి ఢిల్లీకి పోయింది రాజీసంప్రతింపులకోసంకాదు; కొందరు పి.సి.సి. సభ్యులకు సంబంధించి సయోధ్యయులుచేసిన ఫిర్యాదు మీద కాంగ్రెస్ అధ్యక్షుడు తుదితీర్పు యిచ్చేముందు మాట్లాడడం కొరకే. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు ముందు తెల్పడంకూడా జరిగిందట.

రాజీప్రతిపాదనలకు సంబంధించి ముఖ్యమంత్రి చేసేదేమీలేదు. తనవైఖరినిగూర్చి వారు పదేపదే నిర్ద్వంద్వంగా ప్రకటన చేశారు. రాజీకి ముఖ్యమంత్రి విముఖులేమీకాదనీ; కానీ, తను సూచించే అభ్యర్థిని కాంగ్రెస్ అధ్యక్షుని అభ్యర్థిగా నామినేట్ చేయుటకు సంజీవరెడ్డి వర్గీయులు అంగీకరించాలని; ఆ సూత్రానికి సంజీవరెడ్డి వర్గీయుల సమ్మతిని కాంగ్రెస్ అధ్యక్షుడు పొందగలిగితే, ఆ వ్యక్తి తాను అభ్యర్థిపేరు ఇవ్వడం జరుగుతుందనేది శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి వైఖరిగా విషయజ్ఞులు చెప్తున్నారు. అదికి ఇంకా రాలేదు. అందువల్ల ముఖ్యమంత్రికి సంబంధించినంతవరకు రాజీకి సమ్మతించడం, తిరస్కరించడం అనేప్రశ్న వుత్పన్నమే కాలేదంటున్నారు.

### గోపాలరెడ్డి ఆశాభావం

ప్రథమంలో అనుకోవడం, ముఖ్యమంత్రి ఇద్దరు ముగ్గురు అభ్యర్థులపేర్ల జాబితా కాంగ్రెస్ అధ్యక్షుని చేతికియిస్తే, సంజీవరెడ్డిగారితో సంప్రదించి, అందులో

### కామరాజ్ మనోవైఖరి

ఒకపేరును రాజీఅభ్యర్థిగా ప్రకటించాలనేది కామరాజ్ ప్రతిపాదన. బహుశా అది కాంగ్రెస్ అధ్యక్షుని ముఖతా వెలువడిన సంజీవరెడ్డిగారి ప్రతిపాదనగా వుండవచ్చు. అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి వర్గీయుడైనా, ఆ పేరు కామరాజ్‌నుండి వస్తే, తమకు గౌరవంగా వుంటుందని సంజీవరెడ్డిగారు చెప్పడం; కామరాజ్ ఆమాట బ్రహ్మానందరెడ్డితో అనడం జరిగింది. ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా ఇది సత్యమైన మాట.

సంజీవరెడ్డిగారి ప్రతిపాదనవెనుక వున్న వుద్దేశ్యం సమైక్యతాభావంకాదనీ; తమవర్గాన్ని విచ్ఛిన్నంచేసే ప్రయత్నమే అని బ్రహ్మానందరెడ్డి వర్గీయులు పసికట్టి, అభ్యర్థుల జాబితా యిచ్చుటకు నిరాకరించారు. సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షునికి ఇచ్చిన మాటను గౌరవించేట్టుంటే, తమ అభ్యర్థి పేరును ఇచ్చుటకు అభ్యంతరంలేదని ముఖ్యమంత్రిచెప్తూనేవున్నారు.

### ఎన్నిక జరగకుండా సయోధ్యులు మళ్లీ ఎత్తులు వేతుకుతారా?

ఈ దశలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కామరాజ్ – బ్రహ్మానందరెడ్డిమధ్య మంతనాలు జరిపినట్లు తెలుస్తున్నది. గోపాలరెడ్డిగారు ఇట్లు కాంగ్రెస్ అధ్యక్షుని పనుపుమీదగాని, అటు బ్రహ్మానందరెడ్డిగారి కోర్కెమీదకాని ఈమంతనాలు జరిపినట్లులేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు–ముఖ్యమంత్రి ఏదోఒక విధంగా ఏకాభిప్రాయానికి వచ్చేట్టు చేయడం గోపాలరెడ్డిగారి సంభాషణల వుద్దేశ్యంగా కనబడుతుంది.

—కొరవ 7 వ పేజీలో



రూ. 25 లకే బీరువాను పొందండి

1. ఆఫీసుల్లోను - ఇండ్లలోను క్రొత్త శోభను చేకూర్చుతూ యెంతో సౌకర్యం చేకూర్చు యస్. యస్. యు. వారి బీరువాలనే వాడండి.
2. అరిగిపోకుండా - తుప్పుపట్టకుండా వుండేవిధముగా ప్రత్యేక పద్ధతుల్లో మేలురకం ఉక్కు రేకుతో అనేక రకములలో తయారగుచున్నవి.
3. మీ అవసరాలకు సరిపోవు విధముగా అన్ని సైజులలో తయారుచేసి యివ్వబడును.
4. సులభమైన వాయిదా పద్ధతులలోను అందగలవు.

— వివరములకు —

శ్రీ సత్యనారాయణ అయిరన్ అండ్ స్టీల్ వర్క్సు

ప్రొప్రయిటర్ : : గోనుగుంట బ్రహ్మయ్య.

కావలి (పోష్టు) - నెల్లూరుజిల్లా. (A P.)

క్రొత్త పోకడలతో నూతనముగ ప్రారంభించిన షాపు

స్పెషల్ వెరైటీస్క్ సారీస్ మీకు ప్రత్యేక అందమును చేకూర్చగలవు

మావద్ద జ్యార్జెట్ చీరలు - నైల్‌రిట్ చీరలు - టెర్‌క్రేప్ చీరెలు, ఫుల్ వాయిల్ ప్రింటు చీరెలు - రూబియా వాయిల్సు - స్విస్ వాయిల్సు - ఇంకా సరిక్రొత్త రకములు చాలా వచ్చియున్నవి. మీరు విచ్చేసి మా నూతనమైన షాపును ప్రోత్సహించి మమ్ములను ఆశీర్వదించవలసినదిగా కోరుచున్నాము.

లక్ష్మీ టెక్స్‌టైల్స్,

ఫ్యాన్సిసిల్కు అండ్ క్లాత్ మర్చంట్సు

( నిర్మల కాఫీవర్క్సు ఎదురుగా )

ట్రంకురోడ్డు — నెల్లూరు

# నెల్లూరులో ఒక 'తాష్కెంట్' సమావేశం

## అభ్యర్థిత్వాలకొరకు ప్రయత్నించుకోండి, పోరాడుకోండి-నిర్ణయానంతరం కాంగ్రెస్ విజయానికి సమైక్యంగా పాటుబడండి!

### నెల్లూరు జిల్లాలోని ఇరువర్గాల కాంగ్రెస్‌వాదులకు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారి విజ్ఞప్తి

## 'మనసులలోని మాలిన్యం తొలగకుండా ఐక్యత సాధ్యమా?'

—విప్లవవర్గ నాయకుని ప్రశ్న

### పార్లమెంటుకు శ్రీ గోపాలరెడ్డి పోటీ-సంజీవయ్యగారికి ఆహ్వానం?



పరాభవ నిజశ్రావణ బహుళ త్రయోదశి మందిరో జేనా? 1967 సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో కాంగ్రెస్ పక్షంగా శుభప్రారంభం అనదగిన సన్నివేశ మొకటి జరిగింది కాబట్టి మందిరోజు గానే మేము పరిగణిస్తాము.

12 తేది జిల్లా పరిషత్తు సమావేశం. జిల్లావ్యాప్తంగావుండే కాంగ్రెస్ ముఖ్యులం దరూవచ్చారు. సమితి అధ్యక్షులు; శాసన సభ్యులుగా వున్నవారు; శాసనసభ్యులు కావాలనుకునేవారు నెల్లూరు కు చేరుకున్నారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ చెంచు రామానాయుడు గారలు కూడా వున్నారు. రద్దయిన సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొని శ్రీ గోపాలరెడ్డిగారు ప్రప్రథమంగా జి. ప. సమావేశంలో పాల్గొన్నారు. తాను జిల్లాపరిషత్తుకు దూరమైన తర్వాత, చెంచు రామానాయుడు గారు కూడా మొదటిసారిగా జి. ప. సమావేశానికి హాజరైనారు. ఏ. సి. సుబ్బారెడ్డిగారొక్కరే ఆరోజు రాని ముఖ్యుడు. జి. ప. సమావేశం సందడిలేకుండా సాఫీగా జరిగిపోయింది. అందువల్లనే నేమో గోపాలరెడ్డిగారు తర్వాత కాస్త సందడి కల్గించారు.

జి. ప. సమావేశానికి వచ్చిన సమితి అధ్యక్షులు, తదితర సభ్యులందరినీ ఆ

—కొరవ 11 వ పేజీలో




విద్యానగర్ (వాకాడు) ప్రాంగణంలో నిర్మించబడి, అమెరికా కాన్సల్ జనరల్ డాక్టరు ఫ్రాంక్లిన్‌చే 3 తేది ప్రారంభోత్సవం జరుపబడిన 'ఇండో - అమెరికా కమ్యూనిటీ హాలు'. భవనం ముందు వున్నది ఫ్రాంక్లిన్ బృందమే.

* * *



వాకాడుకువిచ్చేసిన డాక్టర్ ఫ్రాంక్లిన్‌కు స్వాగతమిస్తున్న నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు. ఫ్రాంక్లిన్ సతీమణికూడా చిత్రంలోవున్నది.




## పాఠశాలల కార్యక్రమాలు-పిల్లల పిర్యాదులు-ఉపాధ్యాయుల సభలు

### ఉదయగిరి ధన్యవాదాలు

సమితి ఉపాధ్యాయులకు ఇన్‌క్రిమెంట్లు, పాఠశాలవుల మంజూరు జరగడం చాల సంతోషం. గుమాస్తాలవద్ద దుమ్ముపట్టి పోయివుండిన ఫైళ్లనంతా తీయించి, దుమ్ము దులిపి, పనిచేయించిన సమితి అధ్యక్షుడు శ్రీ చెంచురామయ్యకు, ఇజాదార్లి బి.డి.ఓ. శ్రీ బాలకృష్ణయ్యకు మా ధన్యవాదములు. సర్వీసు రెగులరైజ్ చేయడము, ప్రొబేషను పీరియడ్ మంజూరు చేయించడంలోకూడా వారు ఈ శ్రద్ధ, సానుభూతులనే ప్రదర్శించగలరని ఆశిస్తాము.

—ఉపాధ్యాయుడు

### పొదలకూరు పిర్యాదు

పొదలకూరు సమితిలో ఉపాధ్యాయులకు మూడునెలలనుండి జీతాలు ఇవ్వలేదని ఒక సంతకంలేని పిర్యాదు. నిజమేనా?

### సైదాపురం స్కూలు

సమితి ఎలిమెంటరీస్కూల్లో టీచర్ల తగాదాలు తప్ప, చదువు శూన్యం అంటుంది ఒకకార్డు. వ్యక్తిగతమైన ఒక విషయాన్నిగూర్చి, తత్పర్యవసానంగా జరిగిన ఒక సంఘటననుగూర్చి గూడా వ్రాస్తుంది.

సమితి ప్రభువులు విచారించడం బాగుంటుంది.

### తడ హైస్కూలు

9 తేది హైస్కూలు సైన్సుక్లబ్ ఆధ్వర్యంలో సభ జరిగింది. అమెరికాలో పని చేస్తూ శలవులోవచ్చివున్న ఈ ప్రాంతీయుడు డాక్టరు పి. పద్మనాభరెడ్డి సైన్సు విషయంలో అమెరికా ప్రగతిని వివరించారు. సాయంకాలం సారస్వతసంఘ ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ, అమెరికాలో విద్యావిధానాన్నిగూర్చి ప్రసంగించారు. హెడ్మాష్టరు శ్రీ రాధాకృష్ణమూర్తి, సారస్వతసంఘ కార్యదర్శి టి. నారాయణరావుగారలు ధన్యవాదములు చెప్పారు.

పద్మనాభరెడ్డిగారి గౌరవార్థం అల్పాహారవిందు జరిగింది.

### సూళ్లూరుపేట గరల్స్ హైస్కూలు

జిల్లాపరిషత్తు బాలికల హైస్కూలు క్రొత్తభవనంలో జులై 4 తేది నుండి పని చేస్తున్నది. 200 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. స్వంత సంసారస్థులైతే ఎవ్వరూ మేలంటారు. పరాయి పంచన వుంటే స్వతంత్రంగా ఏమిచేసుకోలేరు.

—కొరవ 11వ పేజీలో


### పిఠాపురం మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

పెద్దాపురం: D. M. C: O.S. 13 of 1965. E.P. 102 of 1966.

చక్కా బుచ్చిరాజు .... —వాది - డిక్రీహోల్డరు.

మొల్లేటి విశ్వనాథం .... —ప్రతివాది - జె. డెట్టరు.

ఈ నెంబరు వాది, ప్రతివాదిపైన పొందిన డిక్రీబాకీకిగాను ప్రతివాది తాలూకు ఈ నెంబరులో జప్తుఅయిన స్థిరాస్తిని 14-10-66 తేదిన పై కోర్టువారి యెదుట యేలము కాబడును కావలసినవారు పాడుకోవచ్చును. యేలమునకు కావలసిన షరతులు వగైరాలు వాది అడ్వకేటుగారివద్దగాని, పై కోర్టు నాజరుగారి ఆఫీసులోగాని తెలుసుకోవచ్చును.

— షెడ్యూలు —

తూర్పు గోదావరిజిల్లా - పిఠాపురం సబు డిష్ట్రిక్టు కోలంకగ్రామం తాలూకు

| Item No. | పట్టా నెం. | మెరక లేక పల్లం. | వైశాల్యం Hactors | వైశాల్యం A. C. యె. ట్లు. | D. H. R. Value Rs. | Amins Value Rs. | Revenue to be paid Rs. |
|---|---|---|---|---|---|---|---|
| (1) | 239/3 | మెరక | 0–87 | 2–15 | 200/- | 645/- | 10/- |
| (2) | 252/6 | పల్లం | 0–86 | 0–86 | 860/- | 912/- | 20/- |
| (3) | 258/3 | ,, | 0–65 | 1–39 | 1390/- | 1668/- | 25/- |
| (4) | 268/3 | ,, | 2–52 | 6–28 | 6280/- | 7536/- | 125/- |
| (5) | 270/4 | ,, | 1–04 | 2–61 | 2610/- | 3112/- | 50/- |
| (6) | 271/3 | ,, | 1–85 | 4–62 | 4620/- | 4844/- | 90/- |
| | | | 7–29 | 17–91 | | | |

—పిరాట్ల భానుమూర్తి - వాదిఅడ్వకేటు.

